మీ వార్త మాకు పంపండి: 92949 92992
11.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల
సంపుటి 01 | సంచిక 60
TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com
పేజీలు 5



## బడి ఊడ్చేదెవరు

- స్కావెంజర్ల వ్యవస్థ రద్దుతో స్కూళ్లలో పారిశుధ్యం ప్రశ్నార్థకం
- బడులకు రంగులు, మరమ్మతులు సరే.. పరిశుభ్రత మాటేమిటి!
- అపరిశుభ్రమైన గదులు, టాయిలెట్ల నడుమ చదువులెలా..
- ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి: అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో సర్కారు బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కొత్త ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం కోట్ల రూపాయలు కేటాయించింది. విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలకు రంగులు వేస్తూ అందంగా తీర్చిదిద్దుతున్నారు. టాయిలెట్ల రిపేరింగ్, అదనపు టాయిలెట్ల నిర్మాణం, డ్రైయినేజీ వ్యవస్థ సరిచేయడంతో పాటు ఎలక్ట్రికల్ పనులు చకచకా జరిగిపోతున్నాయి. ఈ నెల 12లోపు పాఠశాలలను అందంగా తీర్చిదిద్ది విద్యార్థులకు మంచి వాతావరణంలో స్వాగతం పలికేందుకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రారంభ అనంతరం పరిశుభ్రత గురించి ప్రభుత్వం ఆలోచించింది లేదు. తరగతి గదుల శుభ్రత, మొక్కలకు నీళ్లు, ప్రాంగణాల పరిశు భ్రత, మరీ ముఖ్యంగా టాయిలెట్స్ క్లీనింగ్ పనులు స్కావెంజర్లకు బదులు పంచాయతీలకు రెండేండ్ల క్రితం గత ప్రభుత్వం అప్పగించడంతో పనులు సరిగ్గా జరగడం లేదు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశు ధ్యం, శానిటేషన్ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడీ సమస్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది.

4

## జూలైలో ఐద్వా రాష్ట్ర శిక్షణ తరగతులు

4

ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి

# కమలం గూటికి ? గంగుల


## బీఆర్ఎస్‌ను వీడనున్న ఎమ్మెల్యే కమలాకర్

- ఎన్నికల తరువాత నిర్ణయమంటూ అప్పట్లోనే అనుచరులకు లీక్
- ఎట్టకేలకు ముగిసిన ఎలక్షన్స్.. చేరికే తరువాయి..
- ఇప్పటికే బీజేపీ అధిష్టానంతో మంతనాలు..?
- గులాబీ పార్టీకి ఫ్యూచర్ లేదని భావన..
- కాషాయం కండువా వేసుకునేందుకు ముహూర్తం ఖరారు..!
- కమలాకర్ వెంటే నడుస్తామంటున్న అనుచరులు

మిగతా 2

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

ఎన్నికలు ముగిశాయి.. ఫలితాలు వచ్చాయి.. కేంద్రంలో కొత్త ప్రభుత్వం సైతం కొలువుదీరింది. ఇక ఇప్పుడు అందరి దృష్టి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పైనే పడింది. గతంలో ఎన్నికలు పూర్తయ్యాక పార్టీ మారుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దాంతో ఇప్పుడు ఆయన నిజంగానే పార్టీ మారబోతున్నారా..? పార్టీ మారాల్సి వస్తే ఎందులో జాయిన్ అవుతారు..? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే.. ఆయన కాషాయం గూటికి చేరబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వమే కొలువుదీరడంతో.. ఆ పార్టీలో చేరితేనే ఫ్యూచర్ ఉంటుందని ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. తన అనుచరులతో సైతం మాట్లాడినట్లుగా సమాచారం. వారు సైతం ఎమ్మెల్యే వెంట నడుస్తామని చెప్పినట్లుగా టాక్ నడుస్తోంది. దాంతో త్వరలోనే గంగుల కాషాయం కండువా కప్పుకుంటారని తెలుస్తోంది.



TELANGANA CAPITAL EXCLUSIVE

# కమలం గూటికి గంగుల?



- బీఆర్ఎస్‌ను వీడనున్న ఎమ్మెల్యే కమలాకర్
- ఎన్నికల తరువాత నిర్ణయమంటూ అప్పట్లోనే అనుచరులకు లీక్
- ఎట్టకేలకు ముగిసిన ఎలక్షన్స్.. చేరికే తరువాయి..
- ఇప్పటికే బీజేపీ అధిష్టానంతో మంతనాలు..?
- గులాబీ పార్టీకి ఫ్యూచర్ లేదని భావన..
- కాషాయం కండువా వేసుకునేందుకు ముహూర్తం ఖరారు..!
- కమలాకర్ వెంటే నడుస్తామంటున్న అనుచరులు

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

ఎన్నికలు ముగిశాయి.. ఫలితాలు వచ్చాయి.. కేంద్రంలో కొత్త ప్రభుత్వం సైతం కొలువుదీరింది. ఇక ఇప్పుడు అందరి దృష్టి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పైనే పడింది. గతంలో ఎన్నికలు పూర్తయ్యాక పార్టీ మారుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దాంతో ఇప్పుడు ఆయన నిజంగానే పార్టీ మారబోతున్నారా..? పార్టీ మారాల్సి వస్తే ఎందులో జాయిన్ అవుతారు..? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే.. ఆయన కాషాయం గూటికి చేరబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వమే కొలువుదీరడంతో.. ఆ పార్టీలో చేరితేనే ఫ్యూచర్ ఉంటుందని ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. తన అనుచరులతో సైతం మాట్లాడినట్లుగా సమాచారం. వారు సైతం ఎమ్మెల్యే వెంట నడుస్తామని చెప్పినట్లుగా టాక్ నడుస్తోంది. దాంతో త్వరలోనే గంగుల కాషాయం కండువా కప్పుకుంటారని తెలుస్తోంది.

## బండి ప్లస్ గంగుల..?

రాజకీయం అంటేనే ఎత్తులు, జిత్తులు, పైఎత్తులు. ప్రత్యర్థులను ఎదురుగా నిలిచి బెదిరించకుండా.. నెగెటివ్ ప్రచారంతోనూ ముప్పుతిప్పలు పెట్టడం. పొలిటికల్ ఎత్తుగడల్లో ఇదొక భాగం. ఎన్నికల వేళ అపోజిషన్ అభ్యర్థికి దిమ్మ తిరిగేలా చెడు ప్రచారం నిర్వహించడం కామన్. అందులో నూ.. కరీంనగర్ రాజకీయమంటే గంగుల వర్సెస్ బండిలా సాగుతుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీచేసిన బండి సంజయ్.. బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్‌కు గట్టి పోటీ ఇచ్చారు. అయితే.. ఎన్నికల వేళ వారిద్దరి మధ్య మాటల తూటా లు పేలాయి. ఆ సీన్ అంతా అలా ఉంటే.. తాజాగా గంగుల బీజేపీలో చేరుతున్నారనే ప్రచారం రాజకీయ ప్రకంపనలకు కారణమైంది. దీంతో ఇన్నాళ్లు ప్రత్యర్థులుగా ఉన్న బండి సంజయ్, గంగుల కమలాకర్‌లు ఇక నుంచి ఒకే పార్టీలో ఉండబోతున్నారనే సమాచారం. బండి వర్సెస్ గంగుల కాకుండా.. బండి ప్లస్ గంగులలాగా బీజేపీలో రాజకీయాలు మారబోతున్నట్లు తెలుస్తోంది.

## సంజయ్‌కి గంగుల విషెస్..

బీజేపీ మెజార్టీ సాధించి కేంద్రంలో హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని నెలకొల్పింది. దాంతో మోడీ మరోసారి ప్రధాని అయ్యారు. అయితే.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బీజేపీ ఎంపీగా పోటీ చేసిన బండి సంజయ్ కుమార్ గత రికార్డులను తిరగరాస్తూ మెజార్టీ సాధించారు. గతంలోని కేసీఆర్ రికార్డును ఆయన బ్రేక్ చేశారు. దాంతో మూడో సారి అధికారం చేపట్టిన మోడీ కేబినెట్‌లో మొదటి సారి సంజయ్‌కి చోటు లభించింది. ఏకంగా హోంశాఖ సహాయ మంత్రిగా ఆయనను నియమించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కరీంనగర్ నుంచి కేంద్ర మంత్రిగా సంజయ్ నియామకం కావడంతో అటు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సైతం శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు సోషల్ మీడియా వేదికగా ఆయన విషెస్ చెబుతూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పరిణామంతో గంగుల ఇక కమలం గూటికి చేరడం ఖాయమనే సంకేతాలు వెలువడ్డాయి. అయితే.. మిగితా వారు పార్టీలకతీతంగా విష్ చేసినప్పటికీ.. గంగుల మాత్రం ఏకంగా ఓ పోస్టర్‌ను రెడీ చేసి విష్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

## బీఆర్ఎస్‌లో ఫ్యూచర్ లేదని..

ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయింది. కాంగ్రెస్ 'చేతి'లో ఓటమిపాలైంది. మరోవైపు.. లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. రాష్ట్రవ్యాప్తంగా కనీసం ఒక్క సీటును సైతం గెలవలేకపోయింది. దీంతో ప్రజల్లో ఆ పార్టీపై ఎంత వ్యతిరేకత ఉందో మరోసారి నిరూపణ అయింది. అందుకే.. ఆ పార్టీ నుంచి ఒక్కొక్కరుగా జారుకునేందుకు సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ కేడర్ చాలా వరకు వదిలిపెట్టి పోయింది. అటు రామగుండం కార్పొరేషన్, పలు మున్సిపాలిటీలను సైతం కాంగ్రెస్ పార్టీ తన ఖాతాలో వేసుకుంది. ఇక ఇటు రెండు ప్రధాన ఎన్నికల్లోనూ పార్టీ పూర్తిగా వీక్ అయిపోయింది. వీటన్నింటి నేపథ్యంలో గంగుల అనుచరులు సైతం భవిష్యత్ వెతుక్కోవాలంటూ కోరినట్లు సమాచారం. అందుకే.. కమలాకర్ సైతం బీఆర్ఎస్ వీడేందుకు రెడీ అయినట్లుగా తెలుస్తోంది. 2028 వరకు రాష్ట్రంలో బీజేపీ పుంజుకొని అధికారంలోకి వస్తుందనే ధీమా వారిలో కలగడంతో.. ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే బీజేపీ అధిష్టానంతోనూ మంతనాలు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది.

## బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

ఎంపీగా బండి సంజయ్ భారీ మెజార్టీతో గెలుపొందడం.. కేంద్ర మంత్రిగా అవకాశం రావడంతో ఇప్పుడు కరీంనగర్ రాజకీయాలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌లా మారబోతున్నాయి. ఇప్పటివరకు బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అన్నట్లుగా రాజకీయాలు నడవగా.. గంగుల కమలాకర్ సైతం కమలం గూటికి చేరితే ఇక ఈ రెండు ప్రధాన పార్టీల మధ్యే రసవత్తర రాజకీయం నడుస్తుందనేది ఓపెన్ టాక్.





# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రంపేట ఉపాధ్యాయులు చంద్రంపేటలోని ఒడ్డెర కాలనీలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులని కోరారు. మే నెలలో ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో మా పాఠశాల విద్యార్థిని తాడేపు జయ 9.7 జిపిఏ సాధించి తెలుగు మీడియంలో విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని అదేవిధంగా లక్ష్మి ప్రసన్న 9.3, రేవతి 9.2 జిపిఏ సాధించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులయిన ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలని చేర్పించి ఉపాధ్యాయుల సేవలు వినియోగించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కరికె పద్మ, కొండికొప్పుల రవి, గువలకొండ శ్రీనివాస్, ముంజ రమ, కరికె శ్రీనివాస్, రాజకుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తెలుసుకుందాం

## రక్తకణాలు ఎలా ఏర్పడతాయి?

శరీరంలోని రక్తంలో ఉండే ఎర్రరక్తకణాలు, రక్త పట్టీలు (ప్లేట్‌లెట్స్), సుమారు 70 శాతం తెల్ల రక్త కణాలు ఎముకల్లో ఉండే మూలగ (Bone Marrow) నుంచి తయారవుతాయి. మిగతా తెల్లరక్త కణాలు రససంబంధిత ధాతువుల (lymphatic tissues) నుంచి తయారవుతాయి. ఎర్ర కణాలు, తెల్లకణాలు, దేహంలో మొదటి నుంచి ఉండే వంశానుగత కణాలు (Stem Cells) ద్వారా క్రమేపీ జరిగే అతిక్లిష్టమైన పరివర్తనం వల్ల ఎముకల్లోని మూలగలో ఉత్పన్నమవుతాయి. మూలగలో ఉండే రక్తకణం కేంద్రకం కలిగి ఉంటుంది. అయితే ఆ రక్తకణం మూలగ నుంచి వెలువడేటపుడు తన కేంద్రకాన్ని పోగొట్టుకుంటుంది. అపుడా రక్తకణం అసంపూర్ణ కణం. అలా వెలువడిన కణం ఊపిరి తిత్తులలోని ప్రాణవాయువును గ్రహించి, దాన్ని కణ జాలాల్లోని (%ఊంబవ%) కార్బన్ డై ఆక్సైడ్‌తో మార్పిడి చేసుకుంటుంది. రక్తకణాలు ముఖ్యంగా మూడు విధులను నిర్వర్తిస్తాయి. అందులో మొదటిది ఎర్రరక్త కణాలు ఆక్సిజన్‌ను రవాణా చెయ్యడమైతే, రెండవది తెల్ల రక్తకణాలు వ్యాధి నిరోధక కణాలుగా వ్యవహరించడం, మూడవది గాయాల నుంచి రక్తం అదేపనిగా కారిపోకుండా గడ్డ కట్టే ప్రక్రియలో తోడ్పడడం.

(సేకరణ: తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి)

# ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి

**మంత్రి ప్రభాకర్ జోలికొస్తే నాలుక కట్ చేస్తా**

**తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మేడి అంజయ్య**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తిమ్మాపూర్:** కౌశిక్ రెడ్డి ఖబడ్దార్ అని తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మేడి అంజయ్య హెచ్చరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జోలికొస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో తిరిగి.. తిన్నింటి వాసాలు లెక్కపెట్టే కౌశిక్‌కు కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. బ్రోకర్ మాటలు మాట్లాడే బీఆర్ఎస్ పార్టీలో చేరి బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. హుజురాబాద్‌లో గెలవానికి ప్రజలను మోసం బ్లాక్మెయిల్ చేశావని, తాను గెలిస్తే శోభాయాత్ర ఓడిపోతే శవయాత్ర అని మాయమాటలు చెప్పి మోసం చేశావని అన్నారు.



## బాలమల్లు కుటుంబానికి పరామర్శ


**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** మండలం లోని సముద్రాల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు వేల్పుల బాలమల్లు కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించారు. నాలుగు రోజుల క్రితం బాలమల్లు మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులను వారి నివాసంలో పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి బాధాకరమని, బాలమల్లు మూడు దశాబ్దాలుగా పేద ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని వారి మరణం తీవ్ర బాధాకరమని అన్నారు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. పరామర్శించిన వారిలో.. సామాజిక కార్యకర్త వేల్పుల శంకర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ కొల్ల రాంరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ గుండ తిరుపతి బిఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపగోని సుభాష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చాడ శ్రీనివాస్ రెడ్డి గడ్డం రాజిరెడ్డి సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు శనిగరం పోచయ్య తదితరులు ఉన్నారు.






## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డికి ఇవ్వాలని బెజ్జంకి మండల రెడ్డి సంఘం తీర్మానం చేసింది. ఈ మేరకు మంగళవారం బెజ్జంకి మండల రెడ్డి సంఘం నాయకులు సమావేశమై పలువురు మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తమను ఆదుకోవాలని వారు కోరారు. 23 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ రాష్ట్రంలోని రెడ్డి సంఘాలను ఏకతాటిపై తీసుకొచ్చింది వెంకటేశ్వర్ రెడ్డి మాత్రమేనని వారు స్పష్టం చేశారు. ఆయనకు రెడ్డి కార్పొరేషన్ ఇచ్చినట్లయితే అటు రెడ్డి సంఘాలకు, ఇటు కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున లాభం చేకూరుతుందని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా రెడ్డి జేఏసీ ఉపాధ్యక్షులు, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బెజ్జంకి మండల రెడ్డి జేఏసీ యూత్ అధ్యక్షులు మిట్టపల్లి చెన్నారెడ్డి, పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఒంటెల సంపత్ రెడ్డి, జంగిటి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చరిత్రలో ఈరోజు (జూన్ 11 మంగళ వారం)

**సంఘటనలు**

**1898:** స్పెయిన్ దేశం నుండి ఫిలిప్పీన్స్‌కు విముక్తి, ఫిలిప్పీన్స్ స్వాతంత్ర్య దినం.
**1951:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల – సింగీతం, ఎంపీపీఎస్ సింగీతం ప్రారంభించబడింది.
**1964:** దక్షిణ ఆఫ్రికాలో నెల్సన్ మండేలా కు జీవిత ఖైదు విధించబడింది.
**1987:** కోల్డ్ వార్: బెర్లిన్ గోడను పగలగొట్టమని అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ బహిరంగంగా మిఖయిల్ గోర్బచెవ్ కు సవాల్ విసిరాడు.
**1987:** 13 సంవత్సరాల క్రూర పాలనకు శిక్షగా మధ్య ఆఫ్రికా మహారాజు జీన్-బెడెల బొకాస్సాకు మరణశిక్ష విధించబడింది.
**1996:** భారత లోక్‌సభ స్పీకర్‌గా పి.ఎ.సంగ్మా పదవిని స్వీకరించాడు.

**జననాలు**

**1902:** పాలకోడేటి శ్యామలాంబ, స్వాతంత్ర్య సమరయోధురాలు, సత్యాగ్రహంలోనూ పాల్గొని జైలులో కఠిన కారాగార శిక్ష అనుభవించింది. (మ.1953)
**1930:** ఆచ్చి వేణుగోపాలాచార్యులు, ప్రముఖ సినీ గీత రచయిత. (మ.2016)
**1932:** గ్రంథాలయ గాంధీ గా ప్రసిద్ధిచెందిన వెలగా వెంకటప్పయ్య జననం (మ. 2014).
**1935:** తిరుమాని సత్యలింగ నాయకర్, మాజీ ఎమ్మెల్యే, మత్స్యకార నాయకుడు. (మ.2016)
**1955:** ప్రముఖ కవి, గీత రచయిత నందిని సిద్ధారెడ్డి జననం.
**1957:** ప్రముఖ పాకిస్థాన్ క్రికెట్ క్రీడాకారుడు జావెద్ మియాందాద్ జననం.
**1975:** తొట్టెంపూడి గోపీచంద్, ప్రముఖ తెలుగు నటుడు మరియు సుప్రసిద్ధ తెలుగు చలన చిత్ర దర్శకుడు టి. కృష్ణ కుమారుడు.

**మరణాలు**

**1999:** జలగం వెంగళరావు, ఆంధ్ర ప్రదేశ్ కు 6 వ ముఖ్యమంత్రి, నక్సలైట్లను ఉక్కుపాదంతో అణచి వేసిన ముఖ్యమంత్రిగా ఆయన దేశవ్యాప్తంగా ప్రసిద్ధిచెందాడు. (జ.1921)
**2002:** చలసాని ప్రసాదరావు, ప్రముఖ రచయిత, చిత్రకారుడు. (జ.1939)
**2017:** సింగిరెడ్డి నారాయణరెడ్డి, గేయరచయిత, సాహితీవేత్త, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత. (జ.1931)

**నేటి పండుగలు/జాతీయ దినోత్సవాలు**
ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం.

**(సేకరణ: తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి)**

# బడి ఊడ్చేదెవరు

- **స్కావెంజర్ల వ్యవస్థ రద్దుతో స్కూళ్లలో పారిశుధ్యం ప్రశ్నార్థకం**
- **బడులకు రంగులు, మరమ్మతులు సరే.. పరిశుభ్రత మాటేమిటి!**
- **అపరిశుభ్రమైన గదులు, టాయిలెట్ల నడుమ చదువులెలా..**
- **ఈ నెల 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం**




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో సర్కారు బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కొత్త ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం కోట్ల రూపాయలు కేటాయించింది. విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలకు రంగులు వేస్తూ అందంగా తీర్చిదిద్దుతున్నారు. టాయిలెట్ల రిపేరింగ్, అదనపు టాయిలెట్ల నిర్మాణం, డ్రైయినేజీ వ్యవస్థ సరిచేయడంతో పాటు ఎలక్ట్రికల్ పనులు చకచకా జరిగిపోతున్నాయి. ఈ నెల 12లోపు పాఠశాలలను అందంగా తీర్చిదిద్ది విద్యార్థులకు మంచి వాతావరణంలో స్వాగతం పలికేందుకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రారంభ అనంతరం పరిశుభ్రత గురించి ప్రభుత్వం ఆలోచించింది లేదు. తరగతి గదుల శుభ్రత, మొక్కలకు నీళ్లు, ప్రాంగణాల పరిశుభ్రత, మరీ ముఖ్యంగా టాయిలెట్స్ క్లీనింగ్ పనులు స్కావెంజర్లకు బదులు పంచాయతీలకు రెండేండ్ల క్రితం గత ప్రభుత్వం అప్పగించడంతో పనులు సరిగ్గా జరగడం లేదు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్యం, శానిటేషన్ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడీ సమస్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. విద్యాసంవత్సరం ప్రారంభంలోపే స్కావెంజర్ల వ్యవస్థ పునరుద్ధరణపై ఒక నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఉపాధ్యాయ సంఘాల భేటీలో చెప్పినట్టుగా.. అన్ని స్కూళ్లకు స్కావెంజర్లను నియమించడం ద్వారా స్వచ్ఛ వాతావరణంలో ప్రభుత్వ స్కూళ్లను నడిపించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. అయితే ప్రభుత్వ పాఠాశాలల్లో పారిశుధ్య పనుల కోసం గత ప్రభుత్వం 40మందిలోపు విద్యార్థులు ఉంటే ఒకరిని వారికి రూ.2వేలు, అంతకంటే ఎక్కువ విద్యార్థులుంటే ఇద్దరు కార్మికులకు రూ.2500 చొప్పున వేతనం చెల్లించేవారు. ఈ వేతనంతోనే సదరు కార్మికులు నిత్యం పాఠశాలల ప్రాంగణాలు, గదులు, టాయిలెట్లను శుభ్రం చేసేవారు. అంతేగాక హైస్కూళ్లలో వందలాది మంది విద్యార్థులకు వీరి సేవలు ఎంతో కీలకం. కానీ రెండేండ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్కావెంజర్ల వ్యవస్థను రద్దుచేసింది. పాఠశాలల్లో పరిశుభ్రతను ప్రభుత్వం.. హెచ్ఎంలు, ఉపాధాయ్యులపై నెట్టేసింది. వారి నుంచి వ్యతిరేకత పెరగడంతో ఆ తర్వాత పంచాయతీలకు అప్పగించింది. ఇదివారికి అదనపు భారమే కాదు.. ఈ పనులకు అదనపు చెల్లింపులు కూడా లేవు. అయినప్పటికి పంచాయితీ కార్మికులు పాఠశాల ప్రాంగణాలను శుభ్రం చేస్తున్నారు. కానీ మరుగుదొడ్లు పరిశుభ్రత చేయడం లేదు. దాంతో బడుల్లో స్వచ్ఛత ప్రశ్నార్ధకంగా మారింది. టాయిలెట్లు పరిస్థితి అధ్వానంగా తయారు కావడంతో విద్యార్థినీ, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గతంలో పనిచేసిన వారిని తిరిగి పిలిచి కొంత డబ్బులు చెల్లించి పనులు చేయించుకునే పరిస్థితి నెలకొంది

**రేపటి నుంచి పాఠశాలలు ప్రారంభం..!**

రేపటి నుంచి స్కూళ్లు ప్రారంభమైతే పరిశుభత్ర ఎలా అనేది ఇప్పుడు ప్రశ్నార్ధంగా మారింది. పల్లె ప్రగతిలో భాగంగా పారిశుధ్యం, హరితహారం, తదితర పనుల్లో పంచాయితీ కార్మికులు తీరిక లేకుండా ఉన్నా.. వీరికి బదుల బాధ్యత అప్పగించడంతో పారిశుధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో అమలుకాక అపరిశుభ్రంగా మారుతున్నాయి. సిబ్బంది కొరత, అదనపు పని భారం వల్ల వారు పాఠశాలలకు వచ్చినా కేవలం బడి ఆవరణ మాత్రమే క్లీన్ చేస్తున్నారు. దీంతో అటు స్వచ్ఛ కార్మికులు లేక.. ఇటు పంచాయితీ కార్మికులు చేయక.. టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. వాటినే విద్యార్థులు ఉపయోగించే పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. ఈ నేపథ్యంలో స్కావెంజర్ల వ్యవస్థను పునరుద్ధరించే విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఆవిష్కరణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించి స్వాతంత్ర సిద్ధి కోసం పోరాడిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. మంగళవారం మధ్యాహ్నం బెజ్జంకి క్రాసింగ్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గతంలో రోడ్డు వెడల్పులో భాగంగా గతంలో ఉన్న నేతాజీ విగ్రహం శిథిలావస్థకు చేరుకోవడంతో ధ్వంసం అయిన, విగ్రహ స్థానంలో కొత్తగా ఆవిష్కరించరించడం జరిగిందన్నారు.

# జూలైలో ఐద్వా రాష్ట్ర శిక్షణ తరగతులు

**ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** స్థానిక కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో జిల్లా కమిటీ సమావేశం %ఎష్ట్ర%.రోజా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు కరీంనగర్ పట్టణంలో నిర్వహించడం శుభ పరిణామం అని, రాష్ట్ర కమిటీ కరీంనగర్ జిల్లాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. మహిళల పట్ల రోజు రోజుకు అఘాయిత్యాలు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు పెరుగుతున్నాయని ప్రభుత్వాలు కొత్తగా కఠిన చట్టాలను రూపొందించడంలోనూ, ఉన్న చట్టాలను అమలు చేయడంలో విఫలం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనలు జరిగినప్పుడే తూ,తూ మంత్రంగా పర్యటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నేరాలను నియంత్రించాలని అన్నారు. ఐద్వా నిరంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కృషి చేస్తుందని,ఆర్థిక, సామాజికంగా,రాజకీయంగా మహిళలు ఉన్నత స్థితికి చేరుకునే విధంగా రాష్ట్ర స్థాయి క్లాసులను కరీంనగర్ జిల్లాలో నిర్వహించి, మహిళా సమస్యలను చర్చించి రానున్న రోజుల్లో మహిళా సమస్యల పట్ల మరింత ఉధృత పోరాటాల నిర్వహించడానికి రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు కరీంనగర్ లో నిర్వహిస్తున్నామని జిల్లావ్యాప్తంగా ఉన్న శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, వ్యాపార వర్గాలు ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కే.స్వరూప, దేవేంద్ర, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.



cinema




# సమంత వెబ్ సిరీస్ లుక్స్

సమంత ది ఫ్యామిలీ మెన్ 2 సిరీస్ దర్శకులతో చేసిన సిటాడెల్ ఇండియన్ వెర్షన్ వెబ్ సిరీస్ రిలీజ్‌కు సిద్ధం అవుతోంది. ఆ సిరీస్‌లో భాగంగా సమంత ఈ ఫొటోషూట్ చేసింది. మరోవైపు.. స్టార్ నటి సమంత చాలా కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నది. గత కొన్ని సంవత్సరాలుగా దేవాలయాలు మరియు చర్చిలను సందర్శిస్తూ వస్తున్నది. తన ఆధ్యాత్మిక భాగాన్ని ఎప్పుడూ దాచలేదు. అలాగే, కొన్ని నెలల క్రితం సమంత తన చేతిలో పవిత్రమైన ఆధ్యాత్మిక గొలుసును మోయడం మనం చూడవచ్చు. ఇప్పుడు, ఆమె ఈషా ఫౌండేషన్‌లో కొన్ని క్లిక్‌లను పోస్ట్ చేసింది. ఆమె సద్గురువును ఆసక్తిగా వింటూ కనిపించింది. ఆమె సందర్శన సమయంలో ఆమె పొందిన సానుకూల క్షణాలన్నింటినీ క్యాప్చర్ చేసింది. క్లిక్‌లు సానుకూలతతో నిండి ఉన్నాయి. ఆమె ఇలా రాసింది, 'మనలో చాలా మంది గురువు లేదా గురువు కోసం వెతుకుతారు. మీ జీవితాన్ని వెలిగించే తీవ్రత, అవగాహన మరియు కరుణతో మీరు ఒకరిని కనుగొన్నప్పుడు, అది అరుదైన ప్రత్యేకత.'